సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు రచిత్‌రాజ్

పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

ఎన్నికల పరిశీలకుడు రచిత్‌రాజ్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకుడు రచిత్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీల వారీగా ఎన్నికల ఐఆర్‌వోలతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వివరాలు, మౌలిక సదుపాయాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, హోమ్ ఓటింగ్‌పై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ సమస్య వచ్చినా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. చెక్ పోస్టుల వద్ద ఎన్నికల నియమావళి ప్రకారం వాహనాలను చెక్ చేయాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకుడు ఉమాకాంత్ ద్రుపాటి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

నర్సింహులపేట: బొజ్జన్నపేటలో కూలీలతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 27 : ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుకున్నారు. అనంతరం సత్యం మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఉపాధి పథకంపై అనేక కొర్రీలు పెడుతూ సామాన్య ప్రజలను ఇబ్బందిపెడుతున్నదన్నారు. కూలీల డబ్బుల చెల్లింపునకు ఆధార్ కార్డు లింక్ పెట్టడం సరికాదన్నారు. కూలీలకు రోజూ రూ.700 చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైండ్ల యాకయ్య, కొమురయ్య, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

ఉపాధి నిధులు తగ్గించే కుట్ర

నర్సింహులపేట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి నిధులు తగ్గించే కుట్ర చేస్తున్నదని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ముంజుపల్లి వీరన్న అన్నారు. శనివారం మండలంలోని బొజ్జన్నపేట, జయపురం గ్రామాల్లో ఉపాధి పనులను వారు పరిశీలించి మాట్లాడారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచడంతోపాటు వ్యవసాయానికి వర్తింపజేయాలన్నారు. పని ప్రదేశాల్లో ప్రమాదశాత్తు కూలీలు మృతిచెందితే వారి కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల నాయకులు అనిల్, పాపారావు, రామస్వామి, వెంకటయ్య, రాములు నర్సమ్మ, వీరమ్మ, శైలజ, కూలీలు పాల్గొన్నారు.

లోతు దుక్కులతో చీడపీడల నివారణ

నర్సింహులపేట, ఏప్రిల్ 27 : వేసవిలో లోతు దుక్కులతో చీడపీడలను నివారించవచ్చని ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో రైతులకు వేసవి దుక్కుల వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. వేసవి దుక్కులు చేయడం వల్ల భూమిలో దాగిఉన్న పురుగుల గుడ్లు, ఇతల శిలీంద్రాలు కూడా నశిస్తాయన్నారు. వేసవి లోతు దుక్కులకు రైతులు మొదటి ప్రాధాన్యం ఇవ్వలన్నారు. ప్రతి రెండు మూడేళ్లకోసారి తప్పనిసరిగా వేసవి లోతు దుక్కులు దున్నాలన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్

- బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే రైతులకు సాగు నీళ్లు
- కేసీఆర్ రోడ్ షోకు ప్రజలు తరలిరావాలి
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్, ఏప్రిల్ 27 : కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే రైతులకు సాగు నీళ్లు, 24 గంటల ఉచిత కరెంట్ అందిందని మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఉయ్యాలవాడ, గుర్రాలకుంటతండా, చాప్లతండా, కస్నాతండా, కొత్త దుబ్బతండా, పాతదుబ్బతండా, హూన్యతండా, లింబ్యాతండా, పెరుమాండ్ల సంకీస, బొడ్రాయితండా, జోగ్యతండా, గొల్లచర్ల గ్రామాల్లో రెడ్యానాయక్ స్థానిక బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హమీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. కేసీఆర్ రైతులకు రైతుబంధు, కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగు జలాలు అందించి రెండు పంటలకూ సమృద్ధిగా నీళ్లు ఇచ్చినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మహబూబాబాద్‌లో నిర్వహించిన సభకు ప్రజలు హాజరు కాలేదన్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, పార్లమెంట్ ఎన్నికల్లో వారికి గుణపాఠం చెప్పాలన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదని, మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ములుగు సభలో మంత్రి సీతక్కను ఓ రైతు 3 ఎకరాలకు కూడా రైతుబంధు ఇవ్వలేదని ప్రశ్నించినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో 8 నుంచి 12 సీట్లు బీఆర్‌ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రైతుల తరఫున పోరాటం చేస్తానన్నారు. మే ఒకటిన మహబూబాబాద్‌లో జరుగనున్న కేసీఆర్ రోడ్డు షోకు 15వేల మంది కార్యకర్తలు తరలిరావాలన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు 14 రోజులు కష్టపడి ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వివరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరంసోత్ బాలునాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నున్న రమణ, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, ఎంపీటీసీలు నున్న మల్లికార్జున్, బానోత్ శంకర్‌కోటి, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు చేరెడ్డి సమ్మిరెడ్డి, తేజావత్ గమ్మిరాజు, గుగులోత్ సునీత, ఉప సర్పంచ్ ధనియాకుల రామారావు, బీఆర్‌ఎస్ నాయకులు మాన్యు పాట్ని, వెంకట్రామ్, గోపి పాల్గొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

తొర్రూరు, ఏప్రిల్ 27: ప్రజలందరిలో సంపూర్ణ అవగాహన ఉంటేనే ఎయిడ్స్ మహమ్మారి నిర్మూలించవచ్చని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బొలుగాని రాములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రోహిణి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధిపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం విద్యావంతుల్లో ఉందన్నారు. సంపూర్ణ సంరక్ష కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ రమేశ్ మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధికి ప్రధానంగా యువత గురవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి సంకోచం లేకుండా చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో బానోత్ రెడ్డి, ఎం కృష్ణవేణి, టీ శారద, ఐక్యుఏసీ కో ఆర్డినేటర్ ఆడెపు వెంకటరమణ, కళాశాల అకడమిక్ కో ఆర్డినేటర్ డీ సునీత, ఎల్డి రమేశ్, అంజు అరా, ఆర్ సునీల్, తిప్పని వెంకన్న, ఎస్ రాధిక, కె రజిత, వల్లపు సోమేశ్వర్, బండపల్లి నగేశ్‌బాబు, చంద్రమౌళి, స్వర్ణ, బేతమల్ల మధు, బేతి రాజేశ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, జడ్పీ చైర్‌పర్సన్ బిందు

రోడ్డు షోను విజయవంతం చేయాలి

బయ్యారం, ఏప్రిల్ 27 : మే ఒకటిన జరగనున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, జడ్పీ చైర్‌పర్సన్ బిందు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయమన్నారు. మహబూబాబాద్ అభ్యర్థి కవిత గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాత గణేశ్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఎంపీటీసీ వజ్జా భద్రయ్య, బీఆర్‌ఎస్ నాయకులు ఏనుగుల ఐలయ్య, తాటి వెంకన్న, బానోత్ శ్రీను, బానోత్ లక్ష్మణ్, శివాజీ, యాకన్న, నీలారపు సంపత్, కీర్తి ఉదయ్, మండ నవీన్, సతీశ్, మందుల గణేశ్, వజ్జ లక్ష్మయ్య, రాసమల్ల వికాస్, కొండ్రు ఐలయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

గార్ల : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. శనివారం గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మే ఒకటిన మహబూబాబాద్‌లో జరగనున్న కేసీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు కష్టపడి ఎంపీ అభ్యర్థి కవితను గెలిపించాలని కోరారు. జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ రమేశ్, పీ రాధాకృష్ణ, లింగాల ఉమేశ్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాను పరిశీలిస్తున్న డీపీవో హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ కృష్ణా రెడ్డి

తాగునీటి సమస్యలు ఉండొద్దు

జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్

నెల్లికుదురు, ఏప్రిల్ 27 : వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ అన్నారు. మండలంలోని రత్తిరాంతండా, బడితండా, కునాయికంట తండాల్లో మిషన్ భగీరథ ఈఈ కృష్ణారెడ్డితో కలిసి శనివారం పర్యటించారు. తాగునీటి సమస్యపై ఆరా తీశారు. కునాయికుంటలో తాగునీటి సమస్య పరిష్కారానికి 1 హెచ్‌పీ మోటరుకు మరమ్మతు చేయించారు. రత్తిరాంతండా, బడితండా, మాను తండాల్లో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా కాకపోవడంతో మూడు గేట్ వాల్వ్‌లకు మరమ్మతు చేయించి నీటి సమస్యను పరిష్కరించారు. రత్తిరాంతండాలో నూతనంగా 1 హెచ్‌పీ మోటరును అమర్చారు. ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో బాలరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

గూడూరు, ఏప్రిల్27 : బీఆర్‌ఎస్ మండల స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం ఉదయం 10.30 గంటలకు చంద్రుగూడెంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి శనివారం ఒక ప్రటనలో తెలిపారు. ఎంపీ, బీఆర్‌ఎస్ లోక్‌సభ అభ్యర్థి మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ హాజరవుతారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు హాజరుకావాలని కోరారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

గార్ల, ఏప్రిల్ 27: నీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జీ సక్రు అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామ పంచాయతీ అంజనాపురంలో తాగు నీళ్ల లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నట్లు తెలిపారు. వెంటనే పరిష్కరించాలని కోరారు.

బోరింగ్ వద్ద నీళ్లు పండుతున్న ప్రజలు

14 కిలోల గంజాయి పట్టివేత

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 27 : 14 కిలోల ఎండు గంజాయి శనివారం మధ్యాహ్నం పట్టుకున్నట్లు టౌన్ సీఐ దేవేందర్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. పట్టణంలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు తొర్రూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఒడిశా రాష్ట్రానికి చెందిన మింట్‌రౌత్ అనే మహిళ అనుమానాస్పదంగా కనిపించడంతో ఆమె వద్ద రెండు బ్యాగుల్లో తనిఖీ చేశారు. వాటిలో 14 కిలోల ఎండు గంజాయి దొరకగా, స్వాధీనం చేసుకొని మహిళపై కేసు నమోదు చేశామనిటౌన్ సీఐ తెలిపారు.

విలేకరిపై దౌర్జన్యం

- భౌతిక దాడికి పాల్పడిన కాంగ్రెస్ యూత్ నాయకులు
- న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

ఇనుగుర్తి, ఏప్రిల్ 27: ఓ పత్రిక విలేకరిపై అధికార పార్టీ యూత్ నాయకులు దాడి చేసిన ఘటన శుక్రవారం రాత్రి ఇనుగుర్తి మండలకేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఓ పత్రికలో పని చేస్తున్న ఇనుగుర్తి మండల విలేకరి గాడుదుల గణేశ్‌పై శుక్రవారం రాత్రి కాంగ్రెస్ యూత్ నాయకులు కొట్టం చరణ్, గండు అజయ్ అసభ్య పదజాలంతో దూషిస్తూ విచక్షణ రహితంగా దాడికి చేశారు. విలేకరి గణేశ్ మాట్లాడుతూ.. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంజి రాజేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని కవర్ చేయడానికి తనను పిలువగా వెళ్లినట్లు తెలిపాడు. అక్కడే ఉన్న కొట్టం చరణ్ తనకు సన్మానం చేయాలని పలుమార్లు వ్యంగ్యంగా మాట్లాడడంతో.., అలా మాట్లాడొద్దని తనకు చెప్పినట్లు వివరించాడు. దీంతో శుక్రవారం రాత్రి గండు అజయ్‌తో తనకు ఫోన్ చేయించి నిర్మానుష్య ప్రదేశానికి రమ్మనగా వెళ్లలేదని తెలిపాడు. అయినా తాను ఎక్కడ ఉన్నానో తెలుసుకొని బైక్‌పై వచ్చి బూతులు తిట్టుతూ కొట్టం చరణ్ 'నేను కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిని.., నీ అంతు చూస్తా' అంటూ దాడి చేశారని తెలిపారు. వారితో తనకు ప్రాణహాని ఉందని, తనపై హత్యాయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై వంశీధర్‌కు శనివారం ఫిర్యాదు చేసినట్లు గణేశ్ తెలిపాడు. ఎస్సై మాట్లాడుతూ.. జరిగిన ఘటనపై విచారణ చేపట్టి, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

పెద్దవంగర: పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీఆర్‌ఎస్ నేతలు

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

పెద్దవంగర, ఏప్రిల్ 27 : బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నాయకత్వంలో వరంగల్‌లో జరుగనున్న కేసీఆర్ రోడ్ షోకు మండలం నుంచి ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, మండల నాయకులు రామచంద్రయ్యశర్మ, యాదగిరిరావు, సుధీర్, మనోహర్, వెంకన్న, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు సోమయ్య, కృష్ణమూర్తి, కుమార్, శ్రీను, మాజీ సర్పంచ్‌లు రఘు, భాస్కర్, పటేల్‌నాయక్, రాజేందర్, మాజీ ఎంపీటీసీలు వెంకట్రామయ్య, రామ్మూర్తిగౌడ్, వెంకన్న, షర్ఫొద్దీన్, వెంకన్న, గిరగాని రవి పాల్గొన్నారు.

గార్లలో వేడుకలు

గార్ల: బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని శనివారం ఘనంగా నిర్వహించారు. గార్లలో పార్టీ జెం డాను మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆవిష్కరించి మాట్లాడారు. కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేశ్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, పాషా, రవీందర్ పాల్గొన్నారు.



గార్ల: బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్ నాయక్

ఒట్టు పెట్టుకొని ఓట్లు ఎందుకు అడుగుతున్నావు?

బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్

కేసముద్రం, ఏప్రిల్ 27 : రాముడి పేరు చెప్పుకొని ఓటు అడుగుతున్నారని బీజేపీని విమర్శిస్తూ, మరోవైపు దేవుడి మీద ఒట్టు వేసి చెబుతున్నా రుణమాఫీ చేస్తానని ఎందుకు అంటున్నావని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి సీతారాంనాయక్ ప్రశ్నించారు. కేసముద్రం విలేజ్‌లో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేవుడి మీద నమ్మకం లేనప్పుడు దేవుడి మీద ఒట్టు వేయాల్సిన అవసరమేంటన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు మానుకోటలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మండల అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి, రాంచందర్‌రావు, శశివర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

హమాలీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కేసముద్రం, ఏప్రిల్ 27: అసంఘటిత రంగంలో పని చేస్తున్న హమాలీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మే డేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. హమాలీ కార్మికులకు కనీస వేతన చట్టం, సంక్షేమ బోర్డు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికల హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు.

రైళ్లలో సాధారణ బోగీలను పెంచాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 27: రైళ్లలో సాధారణ బోగీలను పెంచాలని బోగీల పోరాట సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని ఆయన నిర్వహించి మాట్లాడారు. సాధారణ భోగీల సాధన కోసం గాంధీమార్గంలో శాంతియుతంగా దేశవ్యాప్తంగా ఉత్తరాల కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రైళ్లలో ఎక్కువగా ప్రయాణించే వారికి సాధారణ భోగీలు లేక ఇబ్బంది పడుతున్నారని, కొన్ని సందర్భాలలో ప్రయాణికులకు గాయాలు కూడా అయ్యాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని బాధ్యతగా తీసుకొని దేశ ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు మమత, రత్నమాల, రాజేందర్, యుగేందర్, వేణు గోపాల్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

డోర్నకల్, ఏప్రిల్ 27: టేకులతండాలోని గుడుంబా స్థావరాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం శనివారం దాడులు చేసింది. 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేశారు. దాడుల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై కిరీటి, సిబ్బంది జ్యోతి, నర్సింహారావు, ఇందిర, సంపత్, గద్దర్ పాల్గొన్నారు.

అక్రమ మద్యంపై దృష్టి సారించాలి

ఎన్నికల వ్యయ పరిశీలకుడు దిలీబన్

తొర్రూరు, ఏప్రిల్ 27: అక్రమంగా మద్యం సరఫరా చేసేవారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు దిలీబన్ సూచించారు. తొర్రూరు ఎక్సైజ్‌స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఎన్నికల కోడ్ అమలు నాటి నుంచి తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో చేపట్టిన చర్యలు, నమోదైన కేసులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ మద్యం రవాణాపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఎక్సైజ్‌శాఖ పరిధిలో తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో 40 కేసులు నమోదు చేసి 35 మందిని అరెస్టు చేశామని, 311 లీటర్ల గుడుంబా, 50 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకుని, 1,787 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. రూ.9,13,695 విలువ చేసే మద్యం, బీర్లు, ఏడు వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. 41 బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 18మందిని బైండోవర్ చేసినట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ వివరించారు. సమీక్షలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందరరావు, ఎస్సైలు తిరుపతి, అనిల్ పాల్గొన్నారు.

కేసులపై సమీక్ష చేస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు దిలీబన్

చదువులోనూ రాణించాలి

నర్సింహులపేట, ఏప్రిల్ 27: క్రీడాకారులు క్రీడలతో పాటు చదువులో రాణించినప్పుడే భవిష్యత్ బంగారుమయమవుతుందని ఎస్సై సతీశ్ సూచించారు. శనివారం మండలంలోని జయపురం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రిటైర్డ్ పీఈటీ నెలకుర్తి వీరారెడ్డి ఉచితంగా అందిస్తున్న వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వీరారెడ్డి నెలరోజుల పాటు ఉచితంగా విద్యార్థులు, యువకులకు వాల్‌బాల్‌పై శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. శ్రీను, సత్తిరెడ్డి, అశోక్‌రెడ్డి యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం

తొర్రూరు, ఏప్రిల్ 27: తొర్రూర్ ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి కప్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కో ఆర్డినేటర్ రాయపల్లి యాకయ్య తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన మండల నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య శనివారం టోర్నీని ప్రారంభించి మాట్లాడారు. దేహదారుఢ్యానికి, మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. టోర్నమెంట్ కో ఆర్డినేటర్లు రాయిపెల్లి యాకయ్య, ధరావత్ రాములు, మూల మహేశ్, కోట మురళి, కెప్టెన్లు నాగరాజు, జాఫర్ అలీ, మహేశ్, రమేశ్, కొమ్మనబోయిన వెంకన్న, మనోజ్, క్రీడాకారులు సురేశ్, నవీన్, లింగమూర్తి, జనార్దన్, రవీందర్, రవి లింగరాజు. అశోక్, సాయి పాల్గొన్నారు.

రూ.80వేలు పట్టివేత

గూడూరు/ చిన్నగూడూరు/ డోర్నకల్, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు మండలాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద శనివారం రూ.2.12లక్షల నగదును పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలానికి చెందిన పీ వంశీ ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.80 వేల నగదును గూడూరు మండలంలోని భూపతిపేట చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నట్లు ఎస్సై నగేశ్ తెలిపారు. చిన్నగూడూరు–ఉగ్గంపల్లి రహదారిపై పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా, మండల కేంద్రానికి చెందిన సందీప్ వద్ద రూ.70వేలు లభ్యం కాగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జాన్సీ తెలిపారు. అలాగే డోర్నకల్ మండలం ముల్కలపల్లి చెక్ పోస్టు వద్ద ఖమ్మం జిల్లా పుట్టకోటకు చెందిన కనకయ్య వాహనం తనిఖీ చేయగా రూ.62,700 నగదు లభ్యం కాగా, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

గార్ల, ఏప్రిల్ 27: ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష శనివారం తనిఖీ చేశారు. వైద్యశాల నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ఎన్‌సీడీ ప్రోగ్రామ్‌ను సంక్రమంగా నిర్వహించాలని వారిని ఆదేశించారు. డాక్టర్ విజయ్‌కుమార్, సీహెచ్‌వో కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను అధిగమించాలి : ఎస్‌ఈ

తొర్రూరు, ఏప్రిల్ 27: వేసవిలో విద్యుత్ సరఫరాలో తలెత్తే సాంకేతిక సమస్యలను అధిగమించాలని ట్రాన్స్‌కో మహబూబాబాద్ సర్కిల్ ఎస్‌ఈ జే నరేశ్ సూచించారు. తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని తొర్రూరు, చిన్నవంగర, పెద్దవంగర మండలాల్లో విద్యుత్ సిబ్బందికి 'ప్రమాదాల నివారణ–సాంకేతిక అంశాలపై అవగాహన, శిక్షణ' తరగతులను శనివారం తొర్రూరులోని సోషల్‌వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యుత్ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డీఈటీ సునీతాదేవి, డీఈ మధుసూదన్, ఏడీఈ చలపతిరావు, ఏఈలు వంశీ, యాకన్న, రమేశ్‌బాబు, గ్రామాల ఫోర్‌మెన్లు, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

బిజినెస్ ఆఫర్

★స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్–నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.
NTW-323248

శ్రీకృష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్

★ కన్సల్టేషన్ సమయం: ప్రతి రోజు సా॥ 5 గం.ల నుండి 8.30 ని.ల వరకు మరియు ప్రతి ఆదివారం ఉ॥ 10 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
Dr. A. APARANJI MD (Ayu), Cell: 8106820311, 9676729606
NTW-323305

CHANGE OF NAME
I, VELUPULA KARUNAKAR (New Name), previously called VELPULA KARUNAKAR (Old Name), resident of H.No. 23-6-69/6/2, Vinayaka Colony, Shayampet, Hunter Road, Hanumakonda Dist.-506001, T.S., India. and solemnly declare.

PLOT FOR SALE
★121 గజాలు ప్లాటు 3 లక్షలు, EMI రూ. 10,000/– ప్రతి నెల ఒకరికి ప్లాటు, ఎలక్ట్రిక్ స్కూటర్, గోవా టూర్ ఉచితంగా పొందండి. ఫోన్: 9128245456.
NT-97222

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840

HEALTH CARE
★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం||ల సేవలు అందించబడును. సంప్ర|| 6281476205, 9440325526
KMM_11634

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565